30-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

# " మధురమైన పిల్లలారా - అన్నిటికంటే ముందు ఆత్మనైన నాపై ఏ తుప్పు(మలినము) ఏర్పడి ఉందో అది ఎలా తొలగాలి అని ఆలోచించండి. సూది పై ఏర్పడిన తుప్పు ఉన్నంత వరకు అయస్కాంతము దానిని ఆకర్షించలేదు "

**ప్రశ్న :-** పురుషోత్తమ సంగమ యుగంలో పురుషోత్తములుగా తయారయ్యేందుకు మీరు ఏ పురుషార్థము చేయాలి ?

**జవాబు:-** కర్మాతీతులుగా అయ్యే పురుషార్థము. ఏ కర్మ సంబంధాల వైపు బుద్ధి వెళ్ళరాదు అనగా కర్మ బంధనాలు తమ వైపు ఆకర్షించరాదు. మొత్తం సంబంధమంతా ఒక్క తండ్రితోనే ఉండాలి. ఎవరి పైనా మనసు లాగరాదు. ప్రాపంచిక విషయాలలో, వ్యర్థ మాటలలో మీ సమయం వృథా చేయకండి స్మృతిలో ఉండేందుకు అభ్యాసము చేయండి.

**పాట :- ప్రేయసులారా, మేలుకోండి!.... (జాగ్ సజానియా జాగ్.....)**

**ఓంశాంతి.** ఆత్మిక పిల్లలు శరీరము ద్వారా పాట విన్నారా? ఎందుకంటే తండ్రి ఇప్పుడు పిల్లలైన మిమ్మలను ఆత్మాభిమానులుగా చేస్తున్నారు. మీకు ఆత్మిక జ్ఞానము కూడా లభిస్తుంది. ప్రపంచంలో ఆత్మను గురించిన సత్యమైన జ్ఞానమున్నవారు ఒక్కరు కూడా లేరు. అటువంటప్పుడు పరమాత్మ జ్ఞానమెలా ఉంటుంది? ఇది ఆ తండ్రే కూర్చొని అర్థం చేయిస్తారు. శరీరములో ఉంటూనే అర్థం చేయించాలి. శరీరము లేకుండా ఆత్మ ఏమీ చేయలేదు. మనము ఎక్కడ నివసించేవారమో, ఎవరి పిల్లలమో ఆత్మలకు తెలుసు. ఇప్పుడు మీరు యథార్థంగా తెలుసుకున్నారు. అందరూ పాత్రధారులే. భిన్న-భిన్న ధర్మాల ఆత్మలు ఎప్పుడు వస్తారో కూడా మీ బుద్ధిలో ఉంది. తండ్రి వివరంగా అర్థం చేయించరు. టోకు(హోల్ సేల్)గా అర్థం చేయిస్తారు అనగా సత్యయుగ ప్రారంభము నుండి కలియుగము చివరి వరకు సెకెండులో అర్థం చేయించడం. అందులో మన పాత్ర ఎలా నిర్ణయింపబడిందో తెలుస్తుంది. ఇప్పుడు మీకు తండ్రి ఎవరో, ఈ డ్రామాలో వారి పాత్ర ఏమిటో కూడా తెలుసు - తండ్రి ఉన్నతోన్నతులు. వారు సర్వుల సద్గతిదాత, దుఃఖహర్త - సుఖకర్త అని కూడా మీకు తెలుసు. శివజయంతిని గురించిన గాయనముంది. శివజయంతి అన్నింటికంటే ఉన్నతమైనదని తప్పకుండా అంటారు. ముఖ్యంగా భారతదేశములోనే శివజయంతిని జరుపుకుంటారు. ఏ రాజ్యములో, ఏ ఉన్నత పురుషుల గత చరిత్ర బాగుంటుందో, వారి స్టాంపులు కూడా తయారు చేస్తారు. ఇప్పుడు శివజయంతిని కూడా జరుపుకుంటారు. అందరికంటే ఉన్నతమైన జయంతి ఎవరిదో అర్థం చేయించాలి. కనుక ఎవరి స్టాంపు తయారు చేయాలి? సాధు-సత్పురుషులు, సిక్కులు, ముసల్మానులు, ఆంగ్లేయులు లేక ఎవరైనా మంచి వేదాంతులుగా ఉంటే వారి స్టాంపులు తయారు చేస్తూ ఉంటారు. ఉదాహరణానికి రాణాప్రతాప్ మొదలైన వారి స్టాంపులు కూడా తయారు చేస్తారు. వాస్తవానికి సర్వుల సద్గతిదాత అయిన తండ్రి స్టాంపు ఉండాలి. ఈ సమయంలో తండ్రి రాకుంటే సద్గతి ఎలా జరుగుతుంది? ఎందుకంటే అందరూ రౌరవ నరకంలో మునకలు వేస్తున్నారు. అందరికంటే ఉన్నతమైనవారు శివబాబా, పతితపావనులు. శివుని మందిరాలు కూడా చాలా ఎత్తైన స్థలాలలో నిర్మిస్తారు. ఎందుకంటే వారు ఉన్నతోన్నతులు

కదా. తండ్రే స్వయంగా వచ్చి భారతదేశాన్ని స్వర్గానికి అధికారిగా చేస్తారు. వారు వచ్చినప్పుడు సద్గతి చేస్తారు. కనుక ఆ తండ్రి స్మృతియే ఉండాలి. శివబాబా స్టాంపును ఎలా తయారు చేయాలి? భక్తిమార్గములో అయితే శివలింగాన్ని తయారు చేస్తారు. వారే అత్యంత ఉన్నతమైన ఆత్మ. ఉనతోన్నతమైన మందిరాలు కూడా శివునివేనని అంగీకరిస్తారు. సోమనాథ మందిరము శివునిదే కదా. భారతవాసులు తమోప్రధానమైనందున శివుడనగా ఎవరో ఎవ్వరికీ తెలియదు. ఎవరిని పూజిస్తున్నారో, వారి కర్తవ్యమేదో తెలియదు. రాణాప్రతాప్ కూడా యుద్ధము చేశాడు. అదేమో హింస. ఈ సమయంలో అందరూ డబుల్ హింసకులుగా ఉన్నారు. వికారాల వశమై కామ ఖడ్గాన్ని ఝుళిపించుట కూడా హింసయే కదా. ఈ లక్ష్మీనారాయణులు డబుల్ అహింసకులు. ఎప్పుడైతే మనుష్యులకు సంపూర్ణ జ్ఞానముంటుందో అప్పుడు అర్థ సహితంగా స్టాంపులను తయారుచేస్తారు. సత్యయుగంలో ఈ లక్ష్మీనారాయణుల స్టాంపు మాత్రమే ఉంటుంది. శివబాబా జ్ఞానము అచ్చట ఉండదు. అందువలన అత్యంత ఉన్నతమైన లక్ష్మీనారాయణుల స్టాంపే ఉంటుంది. ఇప్పుడు కూడా భారతదేశానికి ఆ స్టాంపు ఉండాలి. అత్యంత ఉన్నతమైనవారు త్రిమూర్తి శివ. ఆ స్టాంపు అవినాశిగా ఉండాలి, ఎందుకంటే భారతదేశానికి వారు అవినాశి రాజ్య సింహాసనమునిస్తారు. పరమపిత పరమాత్మయే భారతదేశాన్ని స్వర్గంగా తయారుచేస్తారు. మీలో కూడా బాబా మనలను స్వర్గానికి రాజులుగా చేస్తారని చాలామంది మర్చిపోతారు. ఈ విషయాలను మాయ మరిపింపజేస్తుంది. తండ్రిని గురించి తెలియనందున భారతవాసులు ఎన్నో తప్పులు చేస్తూ వచ్చారు. శివబాబా ఏ కర్తవ్యము చేస్తారో ఎవ్వరికీ తెలియదు. శివజయంతికి అర్థము కూడా తెలియదు. ఈ జ్ఞానము తండ్రి వద్ద తప్ప మరెవ్వరి వద్దా లేదు.

ఇప్పుడు పిల్లలైన మీకు తండ్రి తెలియజేస్తున్నారు - మీరు ఇతరుల పై కూడా దయ చూపండి. స్వయంపై కూడా మీరే దయ చూపుకోండి. టీచరు చదివిస్తారు. ఈ టీచరు కూడా దయ చూపుతారు కదా. నేను టీచరునని వీరు కూడా చెప్తారు. మిమ్ములను చదివిస్తానని చెప్తున్నారు. వాస్తవానికి దీనిని పాఠశాల అని కూడా అనరాదు. ఇది చాలా పెద్ద విశ్వవిద్యాలయము. మిగిలినవన్నీ అసత్యమైన పేర్లే. ఆ కాలేజీలేవీ కూడా పూర్తి విశ్వాన్ని చదివించవు. కనుక విశ్వవిద్యాలయము ఒక్క తండ్రిది మాత్రమే. వీరు విశ్వమంతటికీ సద్గతినిస్తారు. వాస్తవానికి యూనివర్సిటీ ఇది ఒక్కటే. వీరి ద్వారానే అందరూ ముక్తి - జీవన్ముక్తులకు వెళ్తారు అనగా శాంతి-సుఖాలను ప్రాప్తి చేసుకుంటారు. యూనివర్స్ అంటే ఇదే కదా. అందుకే బాబా భయపడకండి అని చెప్తున్నారు. ఇది అర్థము చేయించాల్సిన విషయము. ఎమర్జన్సీ(అత్యవసర పరిస్థితి) సమయంలో, ఎవ్వరూ ఎవ్వరి మాటా వినరు. ప్రజల పై ప్రజా రాజ్యము జరుగుతూ ఉంటుంది. ఏ ఇతర ధర్మములోనూ ప్రారంభము నుండే వారి రాజ్యముండదు. వారు ధర్మస్థాపన చేసేందుకు వస్తారు. వారి సంఖ్య లక్షలలోకి వచ్చినప్పుడు వారి రాజ్యముంటుంది. ఇక్కడ తండ్రి విశ్వమంతటికి రాజ్యస్థాపన చేస్తున్నారు. ఇది కూడా అర్థము చేయించవలసిన విషయము. దైవీ రాజధాని ఈ పురుషోత్తమ సంగమ యుగములో స్థాపన చేస్తున్నారు. బాబా అర్థం చేయించారు - కృష్ణుడు, నారాయణుడు, రాముడు మొదలైన వారి నల్లని చిత్రాలను కూడా చూపించి అర్థం చేయించండి - కృష్ణుని శ్యామసుందరుడని ఎందుకంటారు? సుందరంగా ఉండినవాడు, శ్యామంగా(నల్లగా) ఎలా అవుతాడు? భారతదేశమే స్వర్గంగా ఉండేది. అదే ఇప్పుడు నరకంగా ఉంది. హెల్ అనగా నలుపు. హెవెన్ అనగా తెలుపు. రామరాజ్యాన్ని పగలు, రావణరాజ్యాన్ని రాత్రి అని అంటారు.

దేవతలను ఎందుకు నల్లగా చేశారో మీరు అర్థము చేయించగలరు. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తున్నారు - మీరిప్పుడు పురుషోత్తమ సంగమ యుగములో ఉన్నారు. వారు లేరు. మీరిక్కడ కూర్చుని ఉన్నారు కదా. ఇక్కడ మీరు సంగమ యుగంలో పురుషోత్తములయ్యేందుకు పురుషార్థము చేస్తున్నారు. వికారీ పతిత మానవులతో మీకు ఎలాంటి సంబంధమే లేదు. అయితే ఇప్పుడింకా కర్మాతీత అవస్థ రాలేదు. అందువలన కర్మ సంబధాలతో కూడా మనసు లగ్నమవుతుంది. కర్మాతీతులయ్యేందుకు స్మృతియాత్ర చేయాలి. తండ్రి అర్థం చేయిస్తున్నారు - మీరు ఆత్మలు, మీకు పరమాత్మ తండ్రి పై ఎంత ప్రేమ ఉండాలి! ఓహో! బాబా మీరు మమ్ములను చదివిస్తున్నారు. ఆ ఉమంగము ఎవ్వరిలోనూ ఉండదు. మాయ క్షణ-క్షణము దేహాభిమానములోకి తీసుకొస్తుంది. శివబాబా ఆత్మలైన మనతో మాట్లాడుతున్నారని అర్థం చేసుకున్నారు. కనుక ఆ ఖుషీ, ఆకర్షణ ఉండాలి కదా. ఏ సూది పై కొంచెము కూడా త్రుప్పు ఉండదో, అది అయస్కాంతము ఎదుట ఉంచితే వెంటనే అతుక్కుంటుంది. కొంచెము తుప్పు ఉండినా అతుక్కోదు. ఆకర్షణ ఉండదు. ఎక్కడ తుప్పు ఉండదో, అటువైపు నుండి అయస్కాంతము ఆకర్షిస్తుంది. పిల్లలు స్మృతియాత్రలో ఉన్నప్పుడు పిల్లలలో ఆకర్షణ ఉంటుంది. తుప్పు ఉంటే అయస్కాంతము లాక్కోలేదు. మీ సూది పూర్తిగా పవిత్రమైనప్పుడు ఆకర్షణ కూడా ఉంటుందని, అందరూ అర్థము చేసుకోగలరు. తుప్పు ఏర్పడి ఉన్నందున ఆకర్షణ ఉండదు. మీరు ఎక్కువగా స్మృతి చేస్తే, మీ వికర్మలు భస్మమవుతాయి. మళ్లీ ఏదైనా పాపము చేస్తే, 100 రెట్లు శిక్ష పడ్తుంది. మళ్లీ తుప్పు పడ్తుంది. తర్వాత స్మృతి చేయలేరు. స్వయాన్ని ఆత్మగా భావించి తండ్రిని స్మృతి చేయండి. స్మృతి మర్చిపోతే తుప్పు పడ్తుంది. కనుక అంత ఆకర్షణ, ప్రేమ ఉండదు. తుప్పు వదిలితే ప్రేమ ఏర్పడ్తుంది. ఖుషీ కూడా ఉంటుంది. ముఖము సంతోషంగా ఉంటుంది. మీరు భవిష్యత్తులో ఇలా తయారవ్వాలి. సేవ చేయకుంటే పాత పనికిరాని మాటలు మాట్లాడుతూ ఉంటారు. ఆ మాటలు తండ్రితో బుద్ధియోగాన్ని తుంచి వేస్తాయి. ఉన్న ప్రకాశము కూడా మాయమైపోతుంది. తండ్రి పై కొంచెము కూడా ప్రేమ ఉండదు. తండ్రిని ఎవరు బాగా స్మృతి చేస్తారో వారికి ప్రేమ ఉంటుంది. తండ్రికి కూడా వారి పై ఆకర్షణ ఉంటుంది. ఏ పుత్రుడు సేవ బాగా చేయడమే కాక, యోగము కూడా చేస్తాడో అతని పై తండ్రికి ప్రేమ ఉంటుంది. నేను ఏ పాపమూ చేయలేదు కదా అని అతడు స్వయం పై గమనముంచుతాడు. స్మృతి చేయకుంటే తుప్పు ఎలా వదలుతుంది? తండ్రి అంటున్నారు - చార్టు ఉంచితే, త్రుప్పు వదులుతుంది. తమోప్రధానము నుండి సతోప్రధానముగా అవ్వాలంటే, త్రుప్పు వదలాలి. త్రుప్పు వదులుతుంది మళ్లీ ఏర్పడ్తుంది.100 రెట్ల శిక్ష పడ్తుంది. తండ్రిని స్మృతి చేయకుంటే ఏదో ఒక పాపము చేసేస్తారు. తండ్రి అంటున్నారు - త్రుప్పు వదలకుండా మీరు నా వద్దకు రాలేరు. లేకుంటే తర్వాత శిక్షలు అనుభవించాల్సి వస్తుంది. దెబ్బలు తినడమే కాక పదవి కూడా భ్రష్టమైపోతుంది. అలాగైతే తండ్రి ద్వారా వారసత్వమేం లభించినట్లు? తుప్పు పట్టే కర్మలేవీ చేయరాదు. మొదట మీకు పట్టిన తుప్పు వదిలించుకునే గమనముంచండి. గమనముంచకుంటే వారి అదృష్టములో లేదని తండ్రి భావిస్తారు. అర్హత ఉండాలి. మంచి గుణాలుండాలి. లక్ష్మీనారాయణుల గుణగణాలు మహిమ చేయబడ్డాయి. ఈ సమయంలో మనుష్యులు లక్ష్మీనారాయణుల ముందు, వారి గుణాలను వర్ణన చేస్తారు. శివబాబాను గురించి తెలియనే తెలియదు. సద్గతి చేసేది శివబాబా ఒక్కరు మాత్రమే. సన్యాసుల వద్దకు వెళ్తారు. కాని సర్వుల సద్గతిదాత ఒక్కరు మాత్రమే. తండ్రే స్వర్గ స్థాపన చేస్తారు.

మళ్లీ క్రిందకే దిగాలి. తండ్రి తప్ప వేరెవ్వరూ పావనంగా చేయలేరు. మనుష్యులు లోతైన గుంటలలో కూర్చుంటారు. దీని కంటే గంగలో కూర్చుంటే, శుభ్రంగానైనా అవుతారు. ఎందుకంటే పతితపావని గంగ అని అంటారు కదా. మనుష్యులు శాంతిని కోరుకుంటారు. వారి పాత్ర పూర్తి అయినప్పుడు ఇంటికి వెళ్తారు. ఆత్మలైన మన ఇల్లు నిర్వాణధామము. ఇక్కడ శాంతి ఎలా వస్తుంది? తపస్సు చేస్తారు. వారు కూడా కర్మలు చేస్తారు కదా. కాకుంటే శాంతిగా కూర్చుంటారు. వారికి శివబాబా గురించి తెలియనే తెలియదు. అదంతా భక్తిమార్గము. ఒక్క పురుషోత్తమ సంగమ యుగములో మాత్రమే తండ్రి వస్తారు. ఆత్మ స్వచ్ఛంగా అయి ముక్తి, జీవన్ముక్తిలోకి వెళ్లిపోతుంది. ఎవరు శ్రమ చేస్తారో, వారే రాజ్యపాలన చేస్తారు. శ్రమ చేయనివారు శిక్షలు అనుభవిస్తారు. ప్రారంభంలో శిక్షల సాక్షాత్కారము కూడా చేయించాను. మళ్లీ చివర్లో సాక్షాత్కారమవుతుంది. శ్రీమతమును అనుసరించనందున ఈ గతి పట్టిందని సాక్షాత్కారములో చూస్తారు. పిల్లలు కళ్యాణకారులుగా అవ్వాలి. తండ్రి మరియు రచనల పరిచయమునివ్వాలి. సూదిని కిరోసిన్‌లో ఉంచితే త్రుప్పు ఎలా వదులుతుందో, అలా తండ్రి స్మృతిలో ఉండుట వలన తుప్పు వదలుతుంది లేకుంటే ఆ ప్రేమ, ఆకర్షణ తండ్రి పైన ఉండవు. బంధు-మిత్రులు మొదలైన వారి పై ప్రేమ ఏర్పడి వారి వద్దకు పోయి ఉంటారు. తుప్పు తినిపోయే ఆ సాంగత్యము ఎక్కడ, ఈ సాంగత్యము ఎక్కడ! తుప్పు పట్టిన వస్తువు జతలో ఉండేవారికి కూడా త్రుప్పు అంటుతుంది. ఆ(తుప్పు) మైల తీసేసేందుకే తండ్రి వస్తారు. స్మృతి ద్వారానే పవిత్రంగా అవుతారు. అర్ధకల్పము నుండి చాలా తీవ్రంగా తుప్పు ఏర్పడి ఉంది. ఇప్పుడు అయస్కాంతమైన తండ్రి చెప్తున్నారు - నన్ను స్మృతి చేయండి. బుద్ధియోగము నాతో ఎంతగా ఉంటుందో, అంత త్రుప్పు వదిలిపోతుంది. నూతన ప్రపంచం తయారయ్యే తీరాలి. మొదట చాలా చిన్న దేవీ దేవతల వృక్షముంటుంది. మళ్లీ అది వృద్ధి చెందుతుంది. అక్కడి నుండి మీ వద్దకు వచ్చి పురుషార్థము చేస్తూ ఉంటారు. పై నుండి ఎవరూ రారు, ఇతర ధర్మాలవారు పై నుండి వస్తారు. ఇక్కడ మీ రాజధాని తయారవుతూ ఉంది. ఆధారమంతా చదువు పైనే ఉంది. తండ్రి శ్రీమతము అనుసారంగా నడవాలి. బుద్ధియోగము బయటకు పోతూ ఉండినా త్రుప్పు పట్టుకుంటుంది. ఇక్కడకు వచ్చేదే అన్ని లెక్కాచారాలు చుక్తా చేసుకొని, జీవించి ఉన్నప్పుడే అన్నీ సమాప్తము చేసుకునేందుకు వస్తారు. సన్యాసులు సన్యసించిన తర్వాత కూడా చాలాకాలము వారి స్మృతి గుర్తుకు వస్తూ ఉంటుంది.

ఇప్పుడు మీకు సత్యమైన సాంగత్యము లభించిందని పిల్లలైన మీకు తెలుసు. మనము మన తండ్రి స్మృతిలోనే ఉంటాము. బంధు-మిత్రులు మొదలైన వారందరూ తెలుసు కదా. గృహస్థ వ్యవహారంలో ఉంటూ కర్మలాచరిస్తూ తండ్రిని స్మృతి చేస్తారు. పవిత్రంగా అవ్వాలి. ఇతరులకు కూడా నేర్పించాలి. అదృష్టముంటే ఇందులో కొనసాగుతారు. బ్రాహ్మణ కులానికే చెందకపోతే దేవతా కులములోకి ఎలా వస్తారు? చాలా సులభంగా పాయింట్లు ఇస్తారు. అవి ఎవరి బుద్ధిలోనైనా వెంటనే కూర్చుంటాయి. వినాశ కాలంలో విపరీత బుద్ధి గలవారి చిత్రము కూడా స్పష్టంగా ఉంది. ఇప్పుడు ఆ చక్రవర్తి పదవి లేనే లేదు. దైవీ రాజ్యముండేది, అది స్వర్గమని పిలవబడేది. ఇప్పుడుండేది పంచాయతి రాజ్యము. ఇలా అర్థము చేయించేందుకు ఆటంకమేదీ లేదు కాని తుప్పు వదిలి ఉంటే ఎవరికైనా బాణము తగులుతుంది. మొదటి తుప్పు వదిలించుకునేందుకు ప్రయత్నించాలి. మీ గుణగణాలు పరిశీలించుకోవాలి. రాత్రింబవళ్ళు మేము ఏమి చేస్తున్నాము? వంటగదిలో వంట తయారు చేస్తూ,

భోజనము చేస్తూ, రొట్టెలు కాలుస్తూ చేయగలిగినంత స్మృతి చేయండి. తిరిగేందుకు వెళ్ళినా స్మృతిలో ఉండండి. తండ్రికి అందరి స్థితులు తెలుసు కదా. ప్రాపంచిక మాటలు మాట్లాడితే తుప్పు ఇంకా ఎక్కువగా ఏర్పడుతుంది. పరచింతన విషయాలేవీ వినకండి. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. ఎలాగైతే తండ్రి మనలను టీచరు రూపంలో చదివించి అందరి పై దయ చూపిస్తారో, అలా మీరు మీ పై మరియు ఇతరుల పై కూడా దయ చూపించాలి. చదువు మరియు శ్రీమతము పై పూర్తి గమనముంచాలి. మీ నడవడికను చక్కదిద్దుకోవాలి.
2. పరస్పరములో పనికిరాని పాత పరచింతన మాటలు మాట్లాడుకుంటూ తండ్రి నుండి బుద్ధియోగాన్ని తుంచరాదు. పాప కర్మలేవీ చేయరాదు. స్మృతిలో ఉంటూ తుప్పు వదిలించుకోవాలి.

# వరదానము :- " సర్వ శక్తులను ఆజ్ఞానుసారము మీ సహాయోగులుగా చేసుకునే ప్రకృతిజీత్ భవ "

అందరికంటే అతి పెద్ద దాసి ప్రకృతి. ఏ పిల్లలైతే ప్రకృతి జీతులుగా అయ్యే వరదానం ప్రాప్తి చేసుకుంటారో వారి ఆజ్ఞానుసారము సర్వశక్తులు మరియు ప్రకృతి రూపి దాసి పని చేస్తుంది, అనగా సమయానికి సహయోగం చేస్తుంది. ఒకవేళ ప్రకృతిజీతులుగా అయ్యేందుకు బదులు నిర్లక్ష్యమనే నిద్రలో మరియు అల్పకాలిక ప్రాప్తి యొక్క నశాలో, వ్యర్థ సంకల్పాల నృత్యంలో మస్త్‌గా ఉండి మీ సమయాన్ని పోగొట్టుకుంటే శక్తులు మీ ఆజ్ఞానుసారము పని చెయ్యలేవు. అందువలన మొదట ముఖ్యమైన సంకల్పశక్తి, నిర్ణయశక్తి మరియు సంస్కార శక్తి మూడూ ఆర్డర్‌లో ఉన్నాయా అని చెక్ చేసుకోండి.

# స్లోగన్ :- " బాప్‌దాదా గుణగానము చేస్తూ ఉంటే స్వయం మీరు కూడా గుణమూర్తులుగా అవుతారు."